పిల్లలూ మీరు సప్త ద్వీపాలు అనే మాట వినే ఉంటారు కదా. అవి ఏమిటో ఇప్పుడు చూద్దామా ?

## సప్త ద్వీపాలు

జంబు

ప్లక్ష

శాల్మలి

కుశ

క్రౌంచ

శాక

పుష్కర

ఈ ద్వీపాలు అన్నీ సప్త సముద్రాల సాంగత్యంలో ప్రకాశవంతంగా విలసిల్లుతూ ఉంటాయి అని పెద్దవాళ్ళు చెపుతారు. మరి ఆ సప్త సముద్రాలు ఏమిటో కూడా చూద్దామా

లవణ (ఉప్పు సముద్రం)

ఇక్షు ( చెరుకు రస సముద్రం)

సుర ( మధుపాన సముద్రం)

సర్పి ( నేతి సముద్రం)

దధి (పెరుగు సముద్రం)

దుగ్ధ ( పాల సముద్రం)

జల (మంచి నీటి సముద్రం)



PDF created with pdfFactory trial version www.pdffactory.com

జంబూ ద్వీపం అంటే మన భరత ఖండం ఉన్న ప్రదేశం ఈ సప్తద్వీపాలన్నింటిలోకి మకుటాయమానమయిన స్థానం కలిగినది. ఈ ఖండం మేరు పర్వత శోభలతో విరాజిల్లుతూ ఉంటుంది.

ఈ మేరు పర్వతం ఎత్తు ఎంతో తెలుసా ? 84,000 యోజనాలు. మేరు పర్వతం భూమిలో ఎంత లోతుకి చొచ్చుకుని పోయి ఉంటుందో తెలుసా ? 16,000 యోజనాలు. మరి వ్యాసార్ధం ఎంతో తెలుసా ? 32,000 యోజనాలు.



సరే మేరు పర్వతం సంగతి వచ్చింది కాబట్టి , సప్త పర్వతాల సంగతి కూడా చూద్దాము ఇప్పుడు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

# సప్త పర్వతాలు

## హిమవత్

## హేమకూట

## నిషధ

## మేరు

## నిల

## శ్వేత

## శృంగి

వీటిలో మొదటి మూడు - హిమవత్, హేమకూట, నిషధ పర్వతాలు మేరు పర్వతానికి దక్షిణ దిక్కులో అమిత తేజస్సుతో అలరారుతూ ఉంటాయి.
చివరన ఉన్న మూడు - నిల, శ్వేత, శృంగి పర్వతాలు మేరు పర్వతానికి ఉత్తర దిక్కులో అమిత తేజస్సుతో అలరారుతూ ఉంటాయి.

మేరు - నిషాధ, నిల పర్వతాల మధ్య ఉన్న ప్రదేశం - భరత వర్షం
హిమవత్ - హేమకూట పర్వతాల మధ్య ఉన్న ప్రదేశం కింపురుషవర్షం
హేమకూట - నిషాధ పర్వతాల మధ్య ఉన్న ప్రదేశం హరి వర్షం
నిల - శ్వేత పర్వతాల మధ్య ఉన్న ప్రదేశం రమ్యక వర్షం
శ్వేత - శృంగి పర్వతాల మధ్య ఉన్న ప్రదేశం హిరణ్మయ వర్షం
శృంగి పర్వతానికి ఆవల ఉన్నది ఉత్తరకురు వర్షం

పైన పేర్కొన్న ప్రతి "వర్షం" సుమారుగా తొమ్మిదివేల యోజనాల విస్తీర్ణంతో ఉంటాయి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

భరత వర్షంలో మేరు పర్వతానికి నాలుగుదిక్కులా సమున్నత మయిన నాలుగు పర్వత శ్రేణులు ఉన్నాయి.

మేరువుకి తూర్పున ఉన్నది మందర పర్వతం
మేరువుకి దక్షిణాన ఉన్నది గంధమాదన పర్వతం
మేరువుకి ఉత్తరాన ఉన్నది సుపార్శ్వ పర్వతం
మేరువుకి పడమరాన ఉన్నది విపుల పర్వతం

మందర పర్వతానికి తలమానిక స్వరూపం కదంబ వృక్షం
మేరు పర్వతానికి తలమానిక స్వరూపం జంబూ వృక్షం
విపుల పర్వతానికి తలమానిక స్వరూపం పిప్పల వృక్షం
సుపార్శ్వ పర్వతానికి తలమానిక స్వరూపం వాత వృక్షం

మేరు పర్వతానికి తలమానికమయిన జంబూ వృక్షాల నుంచే మన ద్వీపానికి జంబూ ద్వీపం అని పేరు వచ్చింది. జంబూ వృక్షం ఫలాలు పండి రాలి పోయినప్పుడు ఆ ఫలాల నుండి వచ్చిన రసామృతం జంబూ నదిగా మారి జంబూ ద్వీపాన్ని సస్యశ్యామలం చేస్తూ ఉండేది అట. ఈ జంబూ రసంతో సారవంత మయిన భూమి పిల్ల తెమ్మెరలు వీచి చల్లబడుతూ "జంబునాదం" అనే బంగారంగా మారుతుంది అని, ఆ జంబునాద బంగారంతో సిద్ధులకి ఆభరణాలు తయారు చేసే వారు అని వినికిడి.

భద్రాశ్వ దేశం మేరు పర్వతానికి తూర్పున, కేతుమాల దేశం మేరు పర్వతానికి పడమరలో భాసిల్లుతూ ఉంటాయి.


PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈ రెండు దేశాల మధ్య ప్రదేశంలో నాలుగు దేవ సరస్సులు ఉన్నవి, అవి వరుసగా - అరుణోదయ, మహాభద్ర, శీతోదక, మానస సరోవరాలు

మేరు పర్వత నాడీ మండల వ్యవస్థగా ఈ క్రిందివి కలిగి ఉంటుంది-
తూర్పున శీతాంత, ముకుంద, కురారి, మాల్యవంత, వైకాంక లు
దక్షిణాన త్రికూట, శిశిర, పతంగ, రుచక నిషాధా లు
పడమరలో శిఖివాసం, వైదుర్యం, కపిల, గంధమాదన, జారుధి లు
ఉత్తరాన శంఖకూట, రిషభ, నాగ, హంస, కాలాంజర లు

మేరు పర్వత అగ్రభాగాన బ్రహ్మదేవుడు నివసించే పట్టణం "బ్రహ్మపురం" ఉంటుంది. గంగా నది శివుడి జటాజూటమ్నుంచి దిగి ఈ బ్రహ్మపురం పావనం చేశాక నాలుగు నదులుగా విడిపోతుంది అట.

ఆ నాలుగు నదులు వరుసగా సీత, అలకనంద, చక్షు, భద్ర.
సీతా నది భద్రాశ్వ దేశాన్ని పావనం చేస్తుంది
అలకనంద నది భరత వర్షాన్ని పావనం చేస్తుంది
చక్షు నది కేతుమాల దేశాన్ని పావనం చేస్తుంది
భద్ర నది ఉత్తర కురు దేశాన్ని పావనం చేస్తుంది.

అదండీ మన వర్షములు, పర్వతాలు, నదులు, వృక్షాలు, సముద్రాల సంగతి. ఈ వివరాలు అన్నీ వివిధ పురాణ కథలలో నుంచి సంగ్రహించబడినవి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

Keywords:
alakananda,
bhadra,
Bharata varsham,
chakshu,
dadhi (venna samudram),
dugdha ( pAla samudram),
gandhamaadana,
gandhamAdana parvatam,
hamsa,
hari,
hEmakUTa,
himavat,
hiranmaya,
ikshu ( cheruku rasa samudram),
jala (manci neeTi samudram),
jambU dweepam,
jambu dwIpam,
jArudhi,
kAlAnjara,
kapila,
Kimpurusha,
krauncha dweepam,
krauncha dwIpam,
kurAri,
kuSa dweepam,
kuSa dwIpam,
lavaNa (uppu samudram),
mAlyavanta,
mandara parvatam,
mEru,
mukunda,
nAga,
nila,
nishadha,
nishAdhA,



PDF created with pdfFactory trial version www.pdffactory.com

patanga,
Plaksha dweepam,
Pushkara dweepam,
Pushkara dwIpam,
ramaNaka,
Ramyaka,
rishabha,
ruchaka,
Saaka dweepam,
Saaka dwIpam,
SAlmali dweepam,
SAlmali dwIpam,
SankhakUTa,
sapta parvatAlu ,
sapta parvatAlu,
sapta parvatamulu,
sapta parvatamulu,
sapta samudrAlu,
sapta samudramulu,
sarpi ( nEti samudram),
SikhivAsam,
SiSira,
sIta,
SItAnta,
SRngi,
supArSwa parvatam,
sura ( madhupAna samudram),
SwEta,
trikUTa,
uttara kuru,
vaiduryam,
vaikAnka,
vipula,



PDF created with pdfFactory trial version www.pdffactory.com